WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 45 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 19 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## స్టాక్ మార్కెట్లు పతనం..

### 852 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్..

### 205 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ




### ఎవరు అడ్డుపడినా ఫ్యూచర్ సిటీని


# నిర్మించి తీరుతాం

- ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం
- రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వన మహోత్సవాన్ని ప్రారంభించిన సీఎం
- గుర్రంగూడ అర్బన్ ఎకో పార్క్ నమూనా సీఎంకు వివరించిన అటవీ అధికారులు
- హరిత నిధి ద్వారా నాగలింగం మొక్క నాటిన సీఎం
- ఢిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదనే తమ ప్రయత్నం



హైదరాబాద్:

ఎల్బీనగర్ ప్రాంతంలో 424 ఎకరాల విస్తీర్ణంలో పార్కు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైడ్రాను తీసుకొస్తే దానిని భూతంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. న్యాయంగా నిర్మాణాలు చేసిన వారికి జోలికి హైడ్రా వెళ్లదని స్పష్టం చేశారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే మాత్రం హైడ్రా ఊరుకోదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. చెరువులు కబ్జాలు చేయడం వల్లే కాలనీల్లో నీళ్లు నిల్వ ఉంటున్నాయన్న సీఎం, ప్రజలు ఈ విషయం గ్రహించాలన్నారు. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వనమహోత్సవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఢిల్లీలో గాలి, నీరు మట్టుత్తం విషమని అక్కడ - మిగతా3లో



## ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- ఈ వాననీటి సంరక్షణ చర్యలతో గండం గట్టెక్కేద్దామా!
- ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు
- రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం
- ఇప్పటి నుంచే అప్రమత్త మవ్వకుంటే ఇబ్బందులే
- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణుల సూచనలు




## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

- నీట్ రీఎగ్జామ్ రాయబోతున్న విద్యార్థులకు ఎన్టీయే సూచన
- జూన్ 21న నీట్ యూజీ రీ-ఎగ్జామ్ యథాతథం
- వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండాలంటూ విద్యార్థులకు ఎన్టీఏ సూచన
- పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశామని వెల్లడి



## కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు

- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రమంత్రి
- రేషన్ కార్డులపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన
- భారీగా రేషన్ కార్డులను తొలగించినట్లు వెల్లడి
- త్వరలోనే కొత్తకార్డులు జారీ చేయనున్నట్లు స్పష్టీకరణ

### 3 రోజులపాటు రిజిస్ట్రేషన్

# సేవలు బంద్

- జూన్ 26 నుంచి 28 వరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సేవలకు బ్రేక్
- వెల్లడించిన రిజిస్ట్రేషన్‌శాఖ ఐజీ
- ప్రజలు తమ పనులకు ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచన
- రిజిస్ట్రేషన్లకు సేవలు పని చేయని దినాలు



హైదరాబాద్

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి వెబ్‌సైట్, అనుబంధ ఆన్‌లైన్ సేవల గురించి ఆ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు కీలక ప్రకటన చేశారు. షెడ్యూల్ చేసిన సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి 28 వరకు తాత్కాలికంగా సేవలు అందుబాటులో ఉండవని వెల్లడించారు. సుమారు ఐదు సంవత్సరాల తర్వాత ఈ సర్వర్ నిర్వహణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్వహణ పనుల - మిగతా3లో

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు

- భారీగా తగ్గనున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు!
- పెట్రో, డీజిల్ వంటి ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్
- ప్రస్తుతం దీని ఉత్పత్తి ఖర్చు చాలా ఎక్కువ
- సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసి తర్వాత నీటిలోకి పంపి హైడ్రోజన్‌ను వేరు చేస్తున్న వైనం
- కొత్త పరిశోధనలో విద్యుత్ అవసరం లేకుండా హైడ్రోజన్ ఉత్పత్తి
- ప్యానెళ్ల ద్వారా నేరుగా నీటి నుంచి హైడ్రోజన్



## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు




- ఇంధన ధరలపై కేంద్ర మంత్రి వివరణ
- ముడి చమురు ధరలు తగ్గిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించలేమన్న సురేశ్ గోపి
- చౌకైన చమురు భారత్‌కు చేరేందుకు సమయం పడుతుందని వ్యాఖ్య



## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

- గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేసిన కవిత
- తాను జైల్లో ఉన్నపుడు కొందరు నేతలు తన వద్దకు వచ్చారన్న కవిత
- బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో వచ్చారని వెల్లడి
- ఆ ప్రతిపాదనను తాను తీవ్రంగా వ్యతిరేకించానన్న కవిత
- పార్టీ కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధపడ్డానని వెల్లడి

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో - మిగతా3లో

# ఏడు రకాల సన్నాలకు బోనస్

- రైతు భరోసా తేదీలో మార్పు
- మంత్రివర్గం కీలక నిర్ణయం
- వానాకాలం సాగుకు రైతు భరోసా ఇవ్వాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం
- హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై చర్చ
- ఈ నెల 30న రైతుభరోసా నిధులు విడుదల
- వీబీజీ రామ్‌జీ పథకంపై నిరసన తెలిపాలని నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై చర్చించిన సీఎం, మంత్రులు




హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ అనధికార సమావేశంలో రైతు భరోసా సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం సాగుకు రైతు భరోసాను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 30 నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ నెల 30న మధిరలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని - మిగతా3లో



## నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు 'డిజిటల్ రిజిస్ట్రీ' ఏర్పాటు

- కేంద్రం, బీసీఐలకు సుప్రీం నోటీసులు
- ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ ఐడీ ఇవ్వాలని విజ్ఞప్తి
- కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, యూజీసీకి నోటీసులు
- సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అవసరమన్న పిటిషన్

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

- కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు!
- ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాల పెరుగుదల
- 2024లో 13.5 శాతం పెరిగిన యాక్సిడెంట్లు.. కేంద్ర నివేదిక వెల్లడి
- ప్రమాదాలకు అతివేగమే ప్రధాన కారణమని గుర్తింపు
- మరణాల వృద్ధిరేటులోనూ దక్షిణ భారతంలో తెలంగాణ టాప్
- చిన్న ప్రమాదాల నమోదుతోనే సంఖ్య పెరిగిందంటున్న అధికారులుు



## నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు
# డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు



దేశంలో నకిలీ న్యాయవాదుల సమస్యకు అడ్డుకట్ట వేయడంతో పాటు న్యాయవాదుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జాతీయ స్థాయిలో డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తదితర సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని గురువారం నోటీసులు జారీ చేసింది. భారత బార్ అసోసియేషన్ (బీఏఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌లో ప్రతిపాదించిన ఆలోచన వినూత్నంగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దీనిని అమలు చేయడం సాధ్యమేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.

**ప్రతి న్యాయవాదికి ప్రత్యేక గుర్తింపు**

దేశవ్యాప్తంగా న్యాయవాదుల కోసం నేషనల్ డిజిటల్ రిజిస్ట్రీ ఫర్ లీగల్ ప్రొఫెషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఆర్‌ఎల్‌పీ) పేరుతో ఒక సమగ్ర డిజిటల్ వేదికను ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఇందులో ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ గుర్తింపు సంఖ్య (యూనిక్ నేషనల్ అడ్వకేట్ ఐడెంటిఫయర్) ఇవ్వాలని సూచించారు. అలాగే న్యాయవాది నమోదు స్థితి, విద్యార్హతలు, క్రమశిక్షణా చర్యల వివరాలు, ప్రాక్టీస్‌కు అర్హత వంటి సమాచారం రియల్‌టైమ్‌లో అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలని కోరారు. ప్రజలు, కోర్టులు లేదా సంబంధిత అధికారులు క్యూఆర్ కోడ్ ద్వారా న్యాయవాది వివరాలను వెంటనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**విభిన్న రాష్ట్రాల్లో విభజనతో సమస్యలు**

పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుతం దేశంలో సుమారు 18 లక్షల మంది న్యాయవాదులు నమోదై ఉన్నారు. అయితే వీరి వివరాలను ఒకే చోట సమగ్రంగా ధ్రువీకరించుకునే జాతీయ స్థాయి డేటాబేస్ లేదు. ప్రస్తుతం 23 రాష్ట్ర బార్ కౌన్సిళ్లు విడివిడిగా నమోదు ప్రక్రియలు నిర్వహిస్తున్నాయని, వీటి మధ్య ఏకరీతి ప్రమాణాలు లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక న్యాయవాది విద్యార్హతలు, నమోదు చెల్లుబాటు వంటి అంశాలను ప్రజలు తక్షణం తెలుసుకునే అవకాశం ప్రస్తుతం లేదని వివరించారు. ఆ పరిస్థితుల వల్ల నకిలీ సర్టిఫికెట్లతో లేదా తప్పుడు సమాచారంతో న్యాయవాదులుగా కొనసాగుతున్న వ్యక్తులను గుర్తించడం కష్టమవుతోందని బీఏఐ అభిప్రాయపడింది. అందుకే సాంకేతికత ఆధారిత శాశ్వత వ్యవస్థ అవసరమని పేర్కొంది.

**సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం**

పిటిషన్‌లో మరో ముఖ్య అంశంగా సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి రూపొందించాలని కోరారు. అడ్వకేట్స్ యాక్ట్-1961లోని సెక్షన్ 49 కింద బీసీఐ దీనికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు న్యాయవాదులు సోషల్ మీడియా వేదికల్లో కోర్టు హాజరులు, కేసుల వివరాలు, వ్యక్తిగత ప్రచారం కోసం వీడియోలు, రీల్స్, ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా పోస్టు చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**‘అసభ్య వ్యాఖ్యలు చూస్తున్నాం’**

విచారణ సందర్భంగా సోషల్ మీడియా ప్రవర్తన అంశం ప్రస్తావనకు రావడంతో ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ వేదికల్లో కొందరు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ‘మేము కొన్ని నమూనాలను చూశాం. చాలా అసభ్యకరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. వాటికి న్యాయవృత్తితో ఎలాంటి సంబంధం లేదు’ అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిజమైన న్యాయవాదులు వృత్తి నైతిక విలువలను గౌరవిస్తారని, న్యాయవాదిగా మారిన మొదటి రోజు నుంచే వృత్తి ధర్మం గురించి నేర్చుకుంటారని పేర్కొంది. న్యాయవృత్తిని అపకీర్తి పరుస్తున్న వ్యక్తులు నిజంగా వృత్తిపరమైన ప్రమాణాలను పాటించే న్యాయవాదులేనా అన్న సందేహం కూడా వ్యక్తం చేసింది.

**యువ న్యాయవాదులే భవిష్యత్తు**

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి యువ న్యాయవాదుల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువ న్యాయవాదులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. దేశంలోని కొన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల్లో యువ న్యాయవాదులు తమ స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకుని విద్యా కార్యక్రమాలు, న్యాయ అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. ‘మన ఆశలన్నీ యువ న్యాయవాదులు, రాబోయే తరం న్యాయవృత్తి సభ్యులపైనే ఉన్నాయి’ అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

**యూజీసీ పాత్ర కూడా కీలకం**

న్యాయ విద్యార్హతల ధ్రువీకరణ కోసం యూజీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. బీసీఐ గుర్తింపు పొందిన అన్ని న్యాయ కళాశాలల డిగ్రీ వివరాలను ఈ పోర్టల్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో న్యాయవాదుల విద్యార్హతలను సులభంగా ధ్రువీకరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో న్యాయ విశ్వవిద్యాలయాలను కూడా కేసులో పక్షాలుగా చేర్చాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

**పర్యవేక్షణ కమిటీ ప్రతిపాదన**

ఎన్‌డీఆర్‌ఎల్‌పీ అమలును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి పురోగతి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ స్థాయి న్యాయ పరిపాలన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా ఆ డిజిటల్ రిజిస్ట్రీని అభివృద్ధి చేయడానికి న్యాయ శాఖ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు



దేశవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు మరో 3 కోట్ల కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) జాబితాల నుంచి 2.21 కోట్ల మంది అనర్హులను తొలగించిన నేపథ్యంలో కొత్త లబ్ధిదారులను చేర్చేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**అనర్హుల జాబితాలో 8.51 కోట్ల మంది**

అనర్హుల తొలగింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలే తమ ప్రమాణాల ప్రకారం నిర్వహించాయని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఫోర్? వీలర్? వాహనాలు కలిగిన వారు సహా మొత్తం 8.51 కోట్ల మంది అనర్హుల జాబితాను కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ గుర్తించి రాష్ట్రాలకు పంపిందన్నారు. అందులో ఇప్పటివరకు 2.21 కోట్ల మందిని మాత్రమే రాష్ట్రాలు తొలగించాయని వివరించారు. కొన్ని రాష్ట్రాలు ఈ ప్రక్రియను పూర్తిచేయగా, మరికొన్ని రాష్ట్రాలు ఇంకా అనర్హులను గుర్తించే పనిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 79 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఖర్చు తగ్గించడం కాదని, నిజంగా అవసరమైన వారికి ఆహార ధాన్యాలు చేరేలా చూడడమేనని స్పష్టం చేశారు.

**ఆహార ధాన్యాలు పంపిణీ**

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేసే లక్ష్యం యథావిధిగా కొనసాగుతోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్? జోషి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ డిజిటలీకరణ వల్లే లబ్ధిదారుల వివరాల ధ్రువీకరణ సులభమైందన్నారు. ప్రస్తుతం పీఎంజీకేవై కింద పంపిణీ అవుతున్న ఆహార ధాన్యాల్లో 98.5 శాతం ఆధార్ ధ్రువీకరణ, ఈ-పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పీఓఎస్) యంత్రాల ద్వారా అందుతున్నాయని చెప్పారు.

**స్మార్ట్ గోదాములు, డిపోలు**

ఆహార ధాన్యాల నిల్వ, పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ గోదాములు, డిపోలు వంటి ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెడుతున్నామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. పూర్తిస్థాయి డిజిటల్ పంపిణీ వ్యవస్థ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కొవిడ్ తర్వాత ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన సహా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కారణంగా సుమారు 25 కోట్ల మంది కడు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. దీనిని ఐఎమ్?ఎఫ్?, నీతి ఆయోగ్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రస్తావించాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది ఆహార సబ్సిడీ భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, కేటాయించిన బడ్జెట్‌తోనే ప్రభుత్వం నిర్వహించగలదని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఏపీ పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పౌరసరఫరాల బియ్యం పక్కదారి పట్టకుండా బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడంతో పకడ్బందీగా సరఫరా జరుగుతోందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బాగా పర్యవేక్షించడంతో విజయవంతమైందని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు చెందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..



దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల్లో కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధి రేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగం వల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా, సుమారు 2,760 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనల కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదు కాని చిన్న చిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం మరియు ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు మరో మూడు రోజులే సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అభ్యర్థులకు కీలక సూచనలు చేసింది. జూన్ 21 (ఆదివారం) జరగనున్న ఈ పరీక్షకు ప్రశాంతంగా సిద్ధం కావాలని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్టీఏ ‘ఎక్స్’ వేదికగా విద్యార్థులకు భరోసానిస్తూ ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. “మీరు ఎంతో కష్టపడి సిద్ధమయ్యారు. ఇప్పుడు మీ శ్రమపై నమ్మకం ఉంచాల్సిన సమయం వచ్చింది. ఆందోళన చెందకుండా, తగినంత విశ్రాంతి తీసుకుని పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చండి” అని పేర్కొంది. మే 3న జరిగిన పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్ యూజీ-2026 పరీక్ష రద్దయిన సంగతి తెలిసిందే. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఏ పునరుద్ఘాటించింది. పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అభ్యర్థులు అధికారిక సమాచారం కోసం ఎన్టీఏ వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని సూచించింది. పరీక్షల ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థుల కోసం ‘మానస్’ (14416) మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఎన్టీఏ సూచించింది. “ఒత్తిడికి లోనవుతుంటే మీరు ఒంటరి వారని భావించకండి. సహాయం కోరడం బలహీనత కాదు, అది మీ బలానికి నిదర్శనం” అని పేర్కొంది. నిర్ధారణ లేని సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కోరింది.

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు..

భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్‌ను భావిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి నుంచి పరిశ్రమలు, రవాణా రంగం వరకు అనేక అవసరాలకు ఉపయోగపడే ఈ స్వచ్ఛ ఇంధనాన్ని తక్కువ ఖర్చుతో తయారు చేయడం కోసం ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీకి చెందిన ఓ స్టార్టప్ కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఎండ, నీటిని ఉపయోగించి నేరుగా హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే ప్రత్యేక ప్యానెల్‌ను రూపొందించినట్లు ప్రకటించింది. జర్మనీలోని కార్ల్‌స్రూహే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కేఐటీ) నుంచి ఏర్పడిన ‘ఫోట్రియాన్’ అనే స్టార్టప్ ఈ ప్యానెల్‌ను అభివృద్ధి చేసింది. సాధారణంగా గ్రీన్ హైడ్రోజన్ తయారీకి ముందుగా సోలార్ ప్యానెల్‌లతో విద్యుత్ ఉత్పత్తి చేసి, దానితో ఎలక్ట్రోలైజర్ ద్వారా నీటిని విడదీసి హైడ్రోజన్‌ను పొందుతారు. అంటే రెండు వేర్వేరు వ్యవస్థలు అవసరం అవుతాయి. అయితే ఫోట్రియాన్ రూపొందించిన కొత్త ప్యానెల్‌లో ఈ రెండు దశలు అవసరం ఉండవని సంస్థ చెబుతోంది. ఏప్రిల్‌లో జర్మనీలో నిర్వహించిన హానోవర్ మెస్సే వాణిజ్య ప్రదర్శనలో ఒక చదరపు మీటర్ విస్తీర్ణం గల నమూనా ప్యానెల్‌ను సంస్థ ప్రదర్శించింది. ఈ ప్యానెల్ సూర్యరశ్మిని గ్రహించి, నీటిలోని అణువులను నేరుగా విడదీసి హైడ్రోజన్, ఆక్సిజన్‌లుగా మారుస్తుంది. ఇందులో ఎక్కడా విద్యుత్ ఉత్పత్తి జరగదు. ‘ఫోటోక్యాటలిసిస్’ అనే ప్రక్రియ ఆధారంగా ఈ సాంకేతికత పనిచేస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తాజా పరిశోధన కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగలిగే విధంగా ప్యానెళ్లను రూపొందించినట్లు ఫోట్రియాన్ వెల్లడించింది. చిన్న పరిశ్రమల నుంచి భారీ సౌర హైడ్రోజన్ కేంద్రాల వరకు వీటిని వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది.

## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు



పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ ఒప్పందంతో ముడిచమురు ధరలు తగ్గిన వెంటనే ఇంధన ధరలను తగ్గించలేమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన ఇదివరకు పెంచిన ధరలను వెంటనే తగ్గించలేమని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. తక్కువధరకు లభించే ముడిచమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని సురేశ్ గోపి తేల్చిచెప్పారు. ఇటీవల ఇంధన ధరల్లో నమోదైన పెరుగుదలపై స్పందించిన సురేశ్ గోపి, లీటర్?కు సుమారు రూ.3.94 మేర పెరుగుదల ప్రభావం మాత్రమే వినియోగదారలపై పడిందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గాయని చెప్పి వెంటనే ఆ పెరుగదలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. చౌకైన ముడి చమురును భారత్?కు తీసుకురావడనాకి హర్మూజ్ జలసంధి గుండా రవాణా చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఆ మార్గంలో నౌకల రాకపోకలు అధికంగా ఉండటంతో పరిస్థితలు సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు.

**పశ్చిమాసియా యుద్ధ ప్రభావం**

పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని సురేష్ గోపీ తెలిపారు. పెరిగిన వ్యయభారాన్ని కొంత మేర కేంద్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకునేలా పన్నుల్లో తగ్గింపు చేయలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు వ్యవస్థను కొనసాగించాల్సిన బాధ్యతను నిర్వర్తించాయని అన్నారు.

**కేరళలో ఎయిమ్స్ ఏర్పాటుపై వ్యాఖ్యలు**

కేరళలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్?) ఏర్పాటు అంశంపైనా సురేష్ గోపీ స్పందించారు. ఎయిమ్స్ ఏర్పాటు సాధారణ కొనుగోలు ప్రక్రియ కాదని, దీనికి నిర్దిష్ట విధానాలను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎయిమ్స్ కోసం గుర్తించిన ప్రదేశాల వివరాలను సంబంధిత కమిటీకి అందించాలని, అనంతరం ఆ ప్రదేశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య మంత్రి కే మురళీధరన్ ఎయిమ్స్‌ను కేరళలో ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చని చేసిన వ్యాఖ్యల్లో కొంత స్పష్టత లోపించిందని సురేష్ గోపీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చర్చించేందుకు తనను సంప్రదిస్తానని ఆరోగ్య మంత్రి చెప్పినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆహ్వానం అందలేదని వెల్లడించారు. ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ముగిశాయి. ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. తాజాగా ఇరు దేశాలు అధ్యక్షులు అవగాహన ఒప్పందంపై డిజిటల్ సంతకాలు కూడా చేశారు. ఈ ఒప్పందం కుదరడం వల్ల చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే ఈ యుద్ధం కారణంగా గత మూడు నెలలుగా చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతేకాకుండగా చమురు సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు ఏర్పాడ్డాయి. దీంతో ఈ ప్రభావం పూర్తిగా తొలగిపోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. చమురు, సహజవాయు సరఫరాలు సాధారణ స్థితికి చేరాయని షిప్పింగ్, బీమా సంస్థలు పూర్తిగా నమ్మిన తర్వాతే ధరలు స్థిరపడే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

# ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు


ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ సారి వర్షాలు కూడా తక్కువేనని తెలుస్తోంది. ఈనెల 9 తేదీన నగరాన్ని కుదిపిన వర్షం తర్వాత ఆ స్థాయిలో పడలేదు. వాతావరణంలో పెనుమార్పులు వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ రానున్న రోజుల్లో నగరంలో నీటి కటకటకు సంకేతాలు. ఇప్పటి నుంచే అప్రమత్తమవ్వకుంటే ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే కురిసిన ప్రతి వాననీటి చుక్కనూ ఒడిసిపట్టాలి. ఇప్పటికే వేసిన ఇంజక్షన్ బోర్లు, తవ్విన ఇంకుడు గుంతలను పునరుద్ధరించి సిద్ధం చేసుకోవాలి.

**పూడిక నిండిపోవడంతోనే**

ఇటీవల కురిసిన వర్షాలకు గచ్చిబౌలి ప్రాంతంలోని మీనాక్షి టవర్స్ ప్రాంతం నీటమునిగింది. హైడ్రా ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ బాక్స్ డ్రైన్‌లు పూడికతో నిండిపోవడం కారణంగా ఆ పరిస్థితి తలెత్తిందని నిర్ధారించింది. వీటిలోని వరద వెళ్తేలోన ఉన్న 4 బోర్ల ద్వారా నీరు ఇంకేది. కానీ ఆ మార్గాల్లో చెత్త అడ్డురావడంతో రోడ్లు మునిగే పరిస్తితి తలెత్తింది. అందువల్ల మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు పూడిక తీత చేపట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉంటుంది.

**ఇవన్నీ పునరుద్ధరిస్తే ఎంతో మేలు**

హెచ్‌ఎంఆర్‌ఎల్ 2018లో మెట్రో రైల్ కారిడార్ వెంట ఇంజక్షన్ బోర్లతో కూడిన వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు 100 చేపట్టింది. వీటితో పాటు భూగర్భజలాలను పెంపొందించేందుకు 200కుపైగా భారీ ఇంకుడు గుంతలనూ



తవ్వించింది. ఒక్కో ట్యాంకు, ఇంజక్షన్ బోరుకు అప్పట్లో రూ.50 వేలును ఖర్చు చేసింది. ఖైరతాబాద్, ఎర్రమంజిల్, కూకట్‌పల్లి, మియాపూర్, జేఎన్‌టీయూ, రాయదుర్గం రూట్‌లలో వీటిని తవ్వించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైతం 50కిపైగా ఇంజక్షన్ బోర్లను వేయించింది. ఏర్పాటు చేయడమైతే చేశారు కానీ వీటి నిర్వాహణ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. చాలాచోట్ల అవి కనుమరుగయ్యాయి. వీటిని పునరుద్ధరించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి ముంపు తప్పే అవకాశముంది. ఈ ఎల్?నినో సమయంలో ఎంతగానో ఉపయోగపడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నగరంలో ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు సంస్థలు, కాలనీ సంఘాలు వేల సంఖ్యలో తవ్వించాయి. వాటన్నింటిలో పూడిక తీయించినట్లయితే నీరు భూమిలోకి ఇంకుతుంది. తద్వారా భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఏర్పడుతుంది.

**తక్షణ కర్తవ్యం :**

పాత ఇంజక్షన్ బోరు ఉన్న ట్యాంకుల పైకప్పు మీదుగా నీరు వెళ్లే విధంగా శుభ్రం చేయాలి

పైపుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతే తొలగించాలి

కాలనీలు, అపార్ట్‌మెంట్లు, పార్కుల్లో తీసిన ఇంకుడు గుంతలు పునరుద్ధరించడం

వాటిలోకి వరదనీరు వచ్చే మార్గాలు శుభ్రం చేయించాలి

నగరంలో రోడ్ల కింద తవ్విన బాక్స్? డ్రైన్లలోనూ పూడిక తీయించాలి

ఇళ్ల ముందు వాననీరు ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి

వాననీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

మరిన్ని ఇంకుడు గుంతలు తవ్వే విధంగా అవగాహన కల్పించాలి

పైన వివరించిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా చాలా వరకు ఎల్?నినో ముప్పు నుంచి తప్పించుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇప్పుడు ఉన్న వర్షాభావ పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే ఇదొక్కటే మార్గం. ప్రభుత్వం ఎన్నిచర్యలు చేపట్టినప్పటికీ పౌరసమాజం నుంచి కూడా సహకారం అవసరం. అందువల్ల జల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా సాగాల్సినటువంటి అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్‌ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్‌ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు. తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్‌ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు. "నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో



చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు. ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్‌ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు. ఎన్నికల సమయంలో చర్చ అంతా కేవలం ప్రభుత్వ వైఫల్యాల గురించే జరిగిందని, కానీ ఆ చేదు నిజాన్ని అంగీకరించడానికి బీఆర్‌ఎస్ నాయకత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. పార్టీలో తాను తీవ్రమైన పక్షపాతాన్ని, అవమానాన్ని చవిచూశానని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏడేళ్ల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ అందుబాటులోకి 'జహీరాబాద్ త్రివేణి వనం'

కాంక్రీటు అడవులుగా మారుతున్న పట్టణాల్లో పచ్చదనం క్రమంగా కనుమరుగవుతోంది. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కరవవుతున్న తరుణంలో దినదినాభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ వాసులకు సరికొత్త ఆహ్లాదం అందుబాటులోకి రానుంది. పట్టణ ప్రజలు ఏడేళ్లుగా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న 'త్రివేణి వనం ఫారెస్ట్ ఈకో పార్కు' ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. నేడు(గురు వారం) సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం వర్చువల్‌గా త్రివేణి వనం పార్కును ప్రారంభించనున్నారు. జహీరాబాద్ పట్టణ శివారులో, హైదరాబాద్–ముంబయి జాతీయ రహదారి పక్కన, మహీంద్రా కర్మాగారానికి సమీపంలో 200 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ 'అర్బన్ ఫారెస్ట్ పార్కు'ను నిర్మించారు. ఏడేళ్ల క్రితం సుమారు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో ఈ పార్క్? నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అటవీ ప్రాంతాన్ని కాపాడుతూనే, పట్టణ ప్రజలకు ప్రశాంతతను పంచేందుకు చేపట్టిన ఈ పార్కు పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఈ వారంలోనే సందర్శకులకు స్వాగతం పలికేందుకు 'త్రివేణి వనం' సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. హరిత నిధి పథకంలో రూ. 55 లక్షలతో పార్కును సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారు.

**వనం పార్కులో ఏమేమి ఉన్నాయంటే**

పిల్లల నుంచి పెద్దల వరకు అందర్ని ఆకట్టుకునేలా ప్రధాన ముఖద్వారం, అటవీ మధ్యలో గజెబో, వాచ్ టవర్ల నిర్మాణం




పూర్తి చేశారు. సందర్శకులు సేద తీరేందుకు నాలుగు రచ్చబండలు, అటవీ జంతువుల దాహం తీర్చడంతో పాటు ప్రజల అవసరాల కోసం సోలార్‌తో నడిచే బోరు బావులను తవ్వించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నడిచేందుకు 5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్ (కాలినడక మార్గం) సిద్ధం చేశారు. యోగా ఏకకాలంలో 50 నుంచి 80 మంది ప్రశాంతంగా ధ్యానం చేసుకునేలా రెండు విశాలమైన యోగా షెడ్లు, చిన్నారులను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా 'చిల్డ్రన్స్ ప్లే ఏరియా', వీటితో పాటు వాష్?రూమ్స్?, సెక్యూరిటీ గది నిర్మాణ పనులు పూర్తయ్యాయి.

# రికార్డు స్థాయి వరి దిగుబడి తెలంగాణలో సన్న బియ్యానికి రెక్కలు

**హైదరాబాద్ :** దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిన ప్పటికీ.. మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు మాత్రం ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు సన్న బియ్యం నిల్వలను అక్రమంగా దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. గత 10 రోజుల్లోనే కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు ధరలు పెరిగాయి. ముఖ్యంగా డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యాన్ని తక్కువ పరిమాణంలో మార్కెట్లోకి వదులుతూ వ్యాపారులు సామాన్య, మధ్యతరగతి వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు.దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కానీ ఈ రికార్డు స్థాయి దిగుబడులు స్థానిక వినియోగదారులకు మాత్రం ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వడం లేదు. ఓ పక్క రాష్ట్రంలో పండించిన సన్న వడ్ల నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ.. ఓపెన్ మార్కెట్లో మాత్రం సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొంతమంది రైస్ మిల్లర్లు, పెద్ద ఎత్తున వ్యాపారం చేసే హోల్‌సేలర్లు కుమ్మక్కై మార్కెట్లో సన్న బియ్యానికి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. ఈ అక్రమ నిల్వలు, సిండికేట్ దందా కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల బడ్జెట్ తలకిందులవు తోంది.ట్రేడర్లు, రిటైల్ వ్యాపారుల చెప్పిన వివరాల ప్రకారం.. గత 10 రోజుల్లోనే వివిధ రకాల సన్న బియ్యం ధరలు కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు పెరిగాయి. మధ్యతరగతి ఇళ్లల్లో ఎక్కువగా ఉపయోగించే సాంబ మసూరి రకం ధర నిన్నమొన్నటి వరకు కిలో రూ. 62 ఉండగా.. అది ఇప్పుడు ఏకంగా రూ. 68 కి చేరింది. మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యం నిల్వలను మిల్లర్లు గోడౌన్లలోనే తొక్కిపెట్టారని, వాటిని హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ ఏజెంట్ల ద్వారా అత్యధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారని తెలుస్తోంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న రకాలను మాత్రమే టార్గెట్ చేసి ఈ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏటా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం, వివిధ సంస్థలు సేకరిస్తున్నాయి. దీనికి అదనంగా మరో 10 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్న వడ్లను మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. రాష్ట్రంలో ప్రతి ఏటా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉత్పత్తి అవుతోంది. ఇంత భారీ స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ మార్కెట్లో కొరత ఏర్పడటం వెనుక పెద్ద స్కామ్ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. పేద, దిగువ మధ్యతరగతి వర్గాల నుంచి సంపన్నుల వరకు అందరూ రోజువారీ ఆహార అవసరాల కోసం సన్న బియ్యాన్నే ఇష్టపడుతుండటంతో వీటికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కర్నూలు, నిజామాబాద్, బాపట్ల, కరీంనగర్ జిల్లాల సోనామసూరి రకాలకు మార్కెట్లో విపరీతమైన క్రేజ్ ఉంది.సన్న బియ్యం పోషక విలువలతో కూడిన ముఖ్యమైన ఆహారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వైట్ రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలకే సరఫరా చేస్తుంది. దీంతో బహిరంగ మార్కెట్లో సన్న బియ్యానికి డిమాండ్ మరింత పెరిగింది. ఈ మార్కెట్ డిమాండ్‌ను కొందరు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిల్వలను బ్లాక్ చేసి, మార్కెట్లోకి తగినంత స్టాక్ రాకుండా అడ్డుకుంటున్నారు. బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని.. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో రైస్ మిల్లులపై దాడులు నిర్వహించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## 3 రోజులపాటు రిజిస్ట్రేషన్ సేవలు బంద్

-మొదటిపేజీ తరువాయి

అనంతరం సర్వర్ వ్యవస్థలు మరింత సజావుగా పనిచేయడం, భద్రతా ప్రమాణాలు బలోపేతం కావడం, సేవల నాణ్యత మెరుగుపడతాయని చెప్పారు.

**వరుస సెలవులు ఉన్నందునే**

నిర్దిష్ట తేదీలనే ఎంచుకోవడానికి గల కారణాలను ఐజీ వివరించారు. ఈ నెల 26న మొహర్రమ్, జూన్ 28న ఆదివారం కారణంగా ఈ రెండు రోజులు ప్రభుత్వ సెలవు ఉందని చెప్పారు. మధ్యలో ఉన్న శనివారం (జూన్ 27) ఒక్కరోజులో మాత్రమే ప్రభుత్వ పని దినంలో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని చెప్పారు. సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా సర్వర్ నిర్వహణ షెడ్యూల్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రజలు తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని, జూన్ 29వ తేదీ నుంచి అన్ని సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు.

## ఎవరు అడ్డుపడినా ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం

-మొదటిపేజీ తరువాయి

నివసించలేమని, వర్షం వస్తే ముంబయి, బెంగళూరులో బయటకు రాలేని పరిస్థితి ఉందన్నారు. దిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్ నగరానికి రాకూడదనే తమ ప్రయత్నమని తెలిపారు.

**అభివృద్ధి చెస్తామంటే అడ్డుకుంటున్నారు**

మూసీ అభివృద్ధి చేస్తామంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో మూసీ చుట్టుపక్కల ఉంటే దోమలు నోట్లోకెళ్లేవన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలనే తాము ప్రయత్నిస్తున్నామని, నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారని రేవంత్ రెడ్డి మండపడ్డారు. అలా చెప్పిన ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవడన్నారు. వాళ్ల ఫ్యూచర్?ను ప్రజలు నిర్ణయిస్తే ఫాంహౌస్?కు పరిమితమయ్యారన్నారు. కల్వకుంట వాళ్ల కడుపు నిండా కాలకూట విషమేనని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. మూసీలో కాలుష్యం కంటే కల్వకుంట వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజలు వాళ్లకు బుద్ధిచెప్పారన్నారు. ప్రజలు మురికిలోనే పొర్లాలని వాళ్లు భావిస్తున్నారన్నారు.

**ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం**

ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సబర్మతి, యమునా కంటే గొప్పగా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. ఎవరు అడ్డంపడి దొర్లినా, ఎండ్రిన్? తాగినా ఫ్యూచర్? సిటీని నిర్మిస్తామన్నారు.

**ఎవరు అడ్డంపడి దొర్లినా, ఎండ్రిన్ తాగినా భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తాం**

ఎవరు అడ్డంపడి దొర్లినా, ఎండ్రిన్ తాగినా భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. సబర్మతి, యుమనా కంటే గొప్పగా మూసీ ప్రక్షాళన చేస్తామని తెలిపారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే.. వీపులకు సున్నం పెడతామని కబ్జాదారులకు సీఎం మరోసారి హెచ్చరించారు.

**దిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదనే తమ ప్రయత్నం : రేవంత్ రెడ్డి**

ఎల్బీనగర్ ప్రాంతంలో 424 ఎకరాలతో పార్కు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైడ్రాను తీసుకొస్తే... దానిని భూతంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. న్యాయంగా నిర్మాణాలు చేసిన వారికి జోలికి హైడ్రా వెళ్లదన్నారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే మాత్రం హైడ్రా ఊరుకోదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. చెరువులు కబ్జాలు చేయడం వల్లే కాలనీల్లో నీళ్లు నిల్వ ఉంటున్నాయని, ప్రజలు ఈ విషయం గ్రహించాలన్నారు. దిల్లీలో గాలి, నీరు మట్నత్తం విషం... అక్కడ నివసించలేమని, వర్షం వస్తే ముంబయి, బెంగళూరులో బయటకు రాలేని పరిస్థితి ఉందన్నారు. దిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదనే తమ ప్రయత్నమని సీఎం ప్రకటించారు.

## ఏడు రకాల సన్నాలకు బోనస్




-మొదటిపేజీ తరువాయి

మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్? కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 30న మధిరలో జరిగే భారీ బహిరంగ సభలో రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఏడు రకాల సన్న రకాల వడ్లకు బోనస్? ఇవ్వాలని నిర్ణయించినట్లుగా వివరించారు. యాసంగి సీజన్?లో సుమారు 80 లక్షల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపిన ఆయన, కేంద్రం మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రుల సమావేశంలో డిమాండ్ చేసినట్లు వివరించారు.

వానాకాలంలో ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కోరుతూ దిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలవాలని నిర్ణయించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రామగుండంలో ఉత్పత్తయ్యే ఎరువుల్లో అత్యధికంగా రాష్ట్రానికే కేటాయించాలన్నారు. హైదరాబాద్? మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ఎంపీలు కలిసి రావాలని కోరారు. ఇకపై డిజిటల్ కేబినెట్ సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

**ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తాం**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై ఎక్కువగా ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలతో విత్తనాలు వేయాలని రైతులను కోరుతున్నామన్నారు. ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. లక్షమెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ యూరియాను కేంద్రం పంపించలేదన్నారు. తెలంగాణలో పండిన పంటలను కొనుగోలు చేయట్లేదని ఆక్షేపించారు. 17 లక్షల మెట్రిక్ టన్నులు తాము కొనుగోలు చేస్తే కేంద్రం ఇంకా కొనుగోలు చేయట్లేదన్నారు. తాము డిమాండ్ చేసినట్లు యూరియా రాకపోతే ఉద్యమం ద్వారానైనా సాధిస్తామన్నారు.

కేంద్రం ఎంఎస్‌పీ ప్రకటించి చేతులు దులుపుకొని రాష్ట్రంపై భారం వేస్తోందన్న మంత్రి తుమ్మల, దిల్లీ వెళ్లి కేంద్రమంత్రులను కలవాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మంత్రులు, అన్ని పార్టీల శాసనసభా పక్ష నేతలతో దిల్లీకి వెళ్తామని తెలిపారు. రామగుండం ఎరువులు ఇతర రాష్ట్రాలకు పంపించి రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. ఇక్కడి ఎరువుల కోసం అవసరమైతే ప్రభుత్వం తరఫున ఉద్యమం చేపడతామన్నారు.

**విబీజీ రామ్‌జీ పథకంపై నిరసన తెలిపాలని నిర్ణయం**

మంత్రి సీతక్క మాట్లాడుతూ వీబీజీ రామ్?జీ జులై 1 నుంచి అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తుందని వివరించారు. ఆ పథకంపై నిరసన తెలపాలని నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. వీబీజీరామ్?జీపై నలుగురు మంత్రులతో కేబినెట్ సబ్? కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ పథకంతో జరిగే నష్టాన్ని మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు.

# సంపాదకీయం

## యుద్ధానికి స్వస్తి?

ప్రపంచాన్ని పలుమార్లు అంతిమ ఘడియల అంచులవరకూ తీసుకెళ్లిన పశ్చిమాసియా యుద్ధం పరిసమాప్తమైంది. ఘర్షణలు నిలిచిపోయాయని ఈ 107 రోజుల్లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపే స్వయంగా ప్రకటించిన సందర్భాలు చాలా ఉన్నాయి గనుక, యుద్ధం ఆగిందంటే ఎవరూ నమ్మలేదు. చివరకు ఇరాన్ ధ్రువీకరించాకే ట్రంప్ మాటను అందరూ విశ్వసించారు. దీన్ని భగ్నం చేసితీరాలన్న కాంక్షతో ఇజ్రాయెల్ చెలరేగిపోతోంది. లెబనాన్‌పై క్షిపణి దాడులు చేస్తోంది. హోర్మూజ్ జలసంధి దగ్గర ప్రస్తుతం 800 నౌకలు నిలిచిపోయాయి. వీటిల్లోని 20,000 మంది సిబ్బంది దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అంతక్రితం మాటెలా వున్నా ట్రంప్ రెండో ఏలుబడిలో అమెరికా, ఇజ్రాయెల్ అవిభక్త కవలల్లా ప్రవర్తించటం మొదలెట్టాయి. సకల వ్యవస్థల్లో ఇజ్రాయెల్ చాపకింద నీరులా విస్తరిస్తున్న తీరుపై అమెరికా ఉన్నతాధికార యంత్రాంగంలోనే భయాందోళనలు అలుముకున్నాయి. నిరుడు సెప్టెంబర్‌లో ట్రంప్ వీరాభిమాని, మాగా ఉద్యమ సారథుల్లో ఒకరైన చార్లీ కిర్క్‌ను దుండగుడు కాల్చిచంపిన ఉదంతంలో ఇజ్రాయెల్ హస్తముందని ఆ ఉద్యమకారులే ఆరోపించారు. అతను ఇరాన్‌పై యుద్ధానికి బద్ధవ్యతిరేకి. ఒబామా హయాంలో ఇరాన్‌తో కుదిరిన అణు ఒప్పందాన్ని గత ఏలుబడిలోనే రద్దుచేసిన ట్రంప్... దాన్ని తలదన్నేలా కొత్త ఒప్పందం సాధించితీరతానని శపథం చేశారు. తాజా ఒప్పందం వివరాలు తెలియాల్సేవున్నా, ఇరు దేశాలమధ్యా కుదిరిందంటున్న అవగాహన గమనిస్తే ఆ శపథం నీరుగారినట్టే. తననూ, పార్టీనీ, దేశాన్నీ అధః పాతాళానికి నెట్టేసిన ఈ యుద్ధం నుంచి బయటపడాలని మొదటి వారానికే ట్రంప్ తహతహలాడారు. కానీ దోవ దొరకలేదు. దీనికి ప్రపంచం భారీ మూల్యం చెల్లించింది. క్షిపణి దాడుల్లో దాదాపు 4,000 మంది ఇరాన్ పౌరులు చనిపోగా, అమెరికావైపు 13 మంది సైనికులు మరణించారు. ఇరాన్‌లో 240 వైద్య ఆరోగ్య కేంద్రాలు ధ్వంసంకాగా, 20 పాఠశాలలు శిథిలాలయ్యాయి. ప్రపంచ పురావస్తు సంపదగా గుర్తించిన అయిదు ప్రాంతాలు, 54 మ్యూజియంలు నాశనమయ్యాయి. చివరకు హోర్మూజ్‌లో భారత్ వస్తున్న నౌకపై దాడి జరిగి మన నావికులు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. విమాన ఇంధన ధరలు రెట్టింపు కావటంతో పలు సంస్థలు వేలాది విమాన సర్వీసుల్ని రద్దు చేశాయి. చమురు ధరలు పైపైకి ఎగబాకి ద్రవ్యోల్బణం పెరిగింది. ఈ యుద్ధంతో మూడున్నర కోట్లమంది పేదరికంలోకి జారుకున్నారని ఏప్రిల్ నెలాఖరున ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. అమెరికా యుద్ధ వ్యయం లక్ష కోట్ల డాలర్లు ఉండొొచ్చని హార్వర్డ్ ఆర్థికవేత్త లిండా బిల్మ్స్ అంచనా. విదేశీ యుద్ధాల్లో అమెరికా ప్రమేయం ఉండబోదని హామీ ఇచ్చి అధికారంలోకొచ్చిన ట్రంప్... దేశాన్ని యుద్ధం ఊబిలోకి నెట్టారు. యుద్ధం మొదలెడుతూనే ఆయతుల్లా అలీ ఖమేనీతోసహా పలువురు అగ్రనాయకుల్ని హతమార్చి అమెరికా చాలా నష్టపోయింది. ఉన్నంతలో మధ్యేవాద దృక్పథంతో ఉండే ఆ నాయకత్వంతో పోలిస్తే ఇప్పుడున్నవారంతా అత్యంత కఠినంగా వ్యవహరించే రకం. అందుకే 'బేషరతు లొంగుబాటు' తప్ప దేనికీ అంగీకరించబోనని మొదట్లో బీరాలు పలికిన ట్రంప్, చివరకు రాజీకోసం కాళ్లావేళ్లా పడాల్సివచ్చింది. ఇంతకూ తనదగ్గరున్న శుద్ధి చేసిన యురేనియంను ఇవ్వ డానికీ, బాలిస్టిక్ క్షిపణుల తయారీని ఆపటానికీ, హోర్మూజ్ వద్ద యథాపూర్వస్థితి పునరుద్ధరణకూ ఇరాన్ అంగీకరించిందా? మరో నాలుగు రోజుల్లో ఆ సంగతి తేలాక ట్రంప్ పరువు మరింత దిగజారుతుంది. వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికలనాటికి ఆర్థికవ్యవస్థ ఎంతో కొంత మెరుగు పడితేనే రిపబ్లికన్ పార్టీకి ఓట్లు రాలతాయనీ, లేదంటే అమెరికన్ కాంగ్రెస్‌పై పట్టు కోల్పోవటం ఖాయమనీ ట్రంప్ బెంగపడుతున్నారు. కానీ ఇంతవరకూ వెల్లడైన వివరా లకే అన్ని వర్గాలూ ఆయన్ను దుయ్యబడుతున్నాయి. ఇరాన్ ముందు సాగిలపడ్డారని విమర్శిస్తున్నాయి. ఆర్థికంగా, సైనికంగా నష్టపోయినా తనకున్న అరకొర బలంతోనే చివరివరకూ దృఢంగా పోరాడి ఇరాన్ తన పంతం నెగ్గించుకుంది. ఏదేమైనా యుద్ధంలో ఆయుధ సంపత్తి కాదు... సంకల్ప బలమే విజేతను నిర్ణయిస్తుందన్న పురాతన చైనా యుద్ధ వీరుడు సన్ జూ మాట మరోమారు రుజువైంది.

# ఆంక్షల చట్రంలో సిరప్‌లు




ఎంతో జాప్యం జరిగాక భారత ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది. దగ్గుకు వాడే సిరప్‌లు ఇకపై వైద్యుల చీటి లేకుండా అమ్మరాదని ఔషధ దుకాణాలపై ఆంక్షలు తీసుకొస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 9నే వెలువడిన ఆ నోటిఫికేషన్ మంగళవారం వెలుగులోకొచ్చింది. విదేశాలతో పోలిస్తే మన వైద్య ఆరోగ్యరంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత చాలా ఎక్కువ. పట్టణాలు, నగరాల్లో ఈ సమస్య లేదు. గ్రామాల్లోనైనా, పట్టణాల్లోనైనా ఔషధ దుకాణాల కొరత మాత్రం ఉండదు. ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి ఔషధాలైనా విక్రయించే అలవాటు కూడా ఎక్కువే. ఈ వెసులుబాటు ఎంత వరకూ వచ్చిందంటే చిన్న చిన్న సమస్యలకు వైద్యుల్ని ఆశ్రయించటంకన్నా మందుల దుకాణంలో సమస్య చెబితే సరిపోతుందన్న అభిప్రాయం సామాన్య జనంలో స్థిరపడింది. పేదరికంవల్ల వైద్యుల దగ్గరకెళ్లే స్తోమత లేకపోవటం కూడా ఇందుకొక కారణం. విదేశాల్లో కేవలం కొన్ని రకాల విటమిన్ మాత్రలు, జలుబు మందులు మాత్రమే చీటి లేకుండా లభిస్తాయి. యాంటీ బయోటిక్స్, కొన్ని ఇతర ఔషధాలు కావాలంటే ప్రిస్క్రిప్షన్ ఉండాలి. అది కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అయి ఉంటేనే విక్రయిస్తారు. ఇక దగ్గు మందు విషయానికొస్తే మనకు అంతర్జాతీయంగా చాలా చెడ్డపేరొచ్చింది. 2022లో పశ్చిమాఫ్రికా దేశమైన గాంబియాలో మన దేశంనుంచి దిగుమతైన దగ్గుమందు సేవించి 70 మంది చిన్నారులు మరణించారు. వీరిలో దాదాపు అందరూ మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతిన్నవారే. అదే సంవత్సరం ఉజ్బెకిస్తాన్‌లో కూడా ఈ కారణంగానే మరో 18 మంది పిల్లలు చనిపోయారు. అటుతర్వాత ఇండోనేసియా, మార్షల్ ఐలాండ్స్ వంటిచోట్ల భారతీయ దగ్గు మందుల నాణ్యతపై ప్రభుత్వాలు హెచ్చరికలు జారీచేశాయి. మన దేశంలోనూ సమస్యలు తలెత్తిన ఉదంతాలున్నాయి. నిరుడు అక్టో బర్‌లో మధ్యప్రదేశ్‌లో దగ్గుమందు వాడకంవల్లే 22 మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పో యారు. ఆ సిరప్‌లో డై ఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ) అనే విషపూరిత పారిశ్రామిక ద్రావకం 45 శాతం ఉన్నట్టు తేలింది. వాస్తవానికి ఆ మందులో అనుమతించదగ్గ పరిమితి కేవలం 0.1 శాతం మాత్రమే. అంటే పరిమితికి మించి వందల రెట్లు ఎక్కువుందన్న మాట! మన ఔషధరంగ నియంత్రణ వ్యవస్థలు పకడ్బందీగా లేవన్న విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. మార్కెట్ రీసెర్చ్ ఫ్యూచర్(ఎంఆర్‌ఎఫ్) నివేదిక ప్రకారం 2024లో దగ్గు మందుల మార్కెట్ విలువ దాదాపు 27 కోట్ల డాలర్లు కాగా, అది యేటా 9.9 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని అంచనా వేశారు. 2035 నాటికి ఇది మూడురెట్లు పెరుగుతుందని చెబుతున్నారు. కొత్త ఔషధాల తయారీ, దిగుమతులు, క్లినికల్ పరీక్షలు, ప్రమా ణాల రూపకల్పన కోసం మనకు కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఉంది. దీనికింద ఆరు జోనల్ కార్యాలయాలు, సబ్ జోనల్ కార్యాల యాలు, వీటికి అనుబంధంగా డ్రగ్ టెస్టింగ్ లాబొరేటరీలు ఉన్నాయి. ఇవిగాక రాష్ట్రాల స్థాయిలో ఔషధ నియంత్రణలు న్నాయి. ఇన్ని రకాల వ్యవస్థలు ఉన్నా నాసిరకం మందులు మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇవి వైద్యసలహా లేకుండానే దుకాణదారుల దగ్గర లభ్యమవుతున్నాయంటే మనం ఎంత ప్రమాదకర స్థితిలో ఉన్నామో అర్థమవుతుంది. ఇదంతా కేంద్ర, రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం సరిగా లేకపోవటం వల్లనేనని చెబుతారు. మన దేశంలో 1,100 దగ్గుమందు ఉత్పాదక సంస్థలుండగా, తనిఖీ చేసిన 90 శాతం సంస్థల్లో నిబంధనలు ఉల్లంఘనలు కనబడ్డాయనీ, వాటిపై చర్యలు తీసుకుంటు న్నామనీ ఇటీవల డీసీజీఐ రాజీవ్ రఘువంశీ చెప్పారు. దగ్గు మందు మాత్రమే కాదు... యాంటీ బయోటిక్స్, నొప్పి నివారణ మాత్రలు, గర్భస్రావ మాత్రలు, నిద్ర మాత్రలు వగైరాల విషయంలోనూ నియంత్రణలు అవసరం. వైద్యుల సలహా లేకుండా వాడటంవల్ల పౌరుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. ఆ సంగతి గ్రహించేలోగానే పరిస్థితి చేయిదాటుతోంది. గర్భస్రావ మాత్రలైతే మహిళల ప్రాణాలు తీస్తున్నాయి. కనుక మొత్తంగా ఔషధ రంగ వ్యవస్థను ప్రక్షాళన చేయటం అత్యవసరం.

# సర్కారీ పెద్దల మస్తిష్కంలో సైతాన్

'నేను నా చుట్టూ ఉన్న వారినే కాదు.. ఎప్పుడూ ఎరగని వాళ్లను కూడా సంతోషంగా ఉంచదలుచుకున్నాను' అని హిట్లర్ నరహంతక సేన బాధితురాలైన చిన్నారి అన్నేఫ్రాంక్ 'ది డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్'లో రాసుకున్నది. నాజీ సేన నెదర్లాండ్స్‌ను హస్తగతం చేసుకున్న తర్వాత యూదుల ఆస్తుల విధ్వంసం, మనుషుల ఊచకోత నుంచి తప్పించుకొనేందుకు రహస్య స్థావరంలోని చీకటి అరలో 761 రోజులు దాక్కున్నది 15 ఏండ్లు కూడా నిండని అన్నేఫ్రాంక్. ఆ భీతావహ కాలంలో తన అనుభవాలు, ఆలోచనలు, భయాలు, హిట్లర్ దారుణాలను డైరీలో నిత్యం నమోదు చేసింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం 1946 తర్వాత మార్కెట్‌లోకి విడుదలైన ఆ చిన్నారి డైరీని ప్రపంచ వ్యాప్తంగా చాలామంది తమ భాషల్లోకి అనువదించారు. ఆ పుస్తకాలు విస్తృతంగా అమ్ముడుపోయాయి. ఆ చిన్నారి మాటలు ప్రపంచంలోని కోట్లాది మందిని కదిలించి, కంటతడి పెట్టించాయి. 60 లక్షల మందిని గ్యాస్ చాంబర్‌లలో వేసి చంపి, కోట్లాది కుటుంబాల కడుపుకోతకు కారణమైన హిట్లర్ పాశవికతను పసి హృదయం అనుభవంలో నుంచి చదివిన ప్రజానీకం మనసులు తల్లడిల్లిపోయాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరకాలం తర్వాత హిట్లర్ లాంటి అమానవీయ పాలకుడు భూమిపై ఏ మూలలోనూ, మానవాళికి ఎదురవ్వకూడదని యావత్తు ప్రజలు నేటికీ కోరుకుంటూనే ఉన్నారు. అయితే నాజీలకు పట్టుబడిన తర్వాత కాన్సన్‌ట్రేషన్ క్యాంపులో తీవ్రమైన ఆకలి, చలికి వణుకుతూ 1945 ఫిబ్రవరిలో తుదిశ్వాస విడిచిన అన్నేఫ్రాంక్ చివరి రోజుల్లో 'నేనింకా.. మనిషిని మంచివాడనే నమ్ముతున్నాను' అని రాసుకున్నది. బహుశా నెత్తుటి నదులను తాగిన, మానవ కళేబరాలను ధరించిన నియంతలను ప్రేమించే పశుత్వం తన తర్వాతి తరం ఎవరిలోనూ ఉండదని అన్నేఫ్రాంక్ ఆశించి ఉంటుంది. ఆధిపత్యం కోసం, అధికారోన్మాదం ఆవహించి విధ్వంసాన్ని విధానంగా ఎంచుకొనే పాలకులను ప్రజాస్వామ్యిక వ్యవస్థలో అన్నేఫ్రాంక్ మాత్రమే కాదు, హృదయమున్నవారెవ్వరూ ఆదర్శంగా తీసుకోరు. కానీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం నెత్తుటి పిపాసిగా, పసి పిల్లల నుంచి పండు ముదుసలి వరకు వేటాడి వధించిన ఉన్మాదిగా చరిత్రలో క్రూరత్వానికి నిలువుటద్దంలా నిలిచిన హిట్లర్ తనకు ఆదర్శమంటున్నారు. హిట్లర్ గురించి పదో తరగతి చదువుతున్నవారికి కూడా తెలుసు. అలాంటిది రేవంత్‌రెడ్డికి తెలియక సీనియర్ జర్నలిస్ట్ ఎన్.రామ్ ముందు హిట్లర్ ఒంట్లోకి వచ్చి హైడ్రాను అమలు చేస్తున్నానని గర్వంగా చెప్పేశాడని అనుకోలేం కదా! ఇంకా విచిత్రమేమిటంటే కఠినంగా వ్యవహరించాలనే స్ఫూర్తితో మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి అలా మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు నిస్సిగ్గుగా సమర్థించే ప్రయత్నం చేయడం దారుణం. నిజంగా అదే ఉద్దేశం అయితే వివాదాస్పదమైన జనాభా నియంత్రణ లాంటి అనేక పథకాలను కఠినాతి కఠినంగా అమలుచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నుంచి మొదలు నేడు వివిధ ఇతర పథకాలను అమలు చేస్తున్న మోదీ వరకు ఎవరి పేర్లను ఉదహరించినా ఇంత బాధపడేవాళ్లం కాదు. పోనీ తెలంగాణకు కాక మరే ఇతర రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే పాలకుడు ఇలాంటిది వాగి నా ఖండించి మరచిపోయేవాళ్లం. కానీ నియంతల చెర నుంచి విముక్తి కోసం కాలం కరవాలంపై మట్టిపాదాలతో పోరు యాత్ర కొనసాగించి, స్వేచ్ఛ కోసం త్యాగాలను కపోతాల్లా ఎగరేసిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా ఉంటూ, హిట్లర్‌ను ఆదర్శంగా ప్రకటించిన రేవంత్‌రెడ్డిని ఎవరైనా ఎలా సహించగలరు? ఆ మాటకొస్తే స్వతంత్ర భారత చరిత్రలోనే కాదు నవీన ప్రపంచంలో ఏ దేశ, రాష్ట్ర పాలకుడు కూడా ఎలాంటి అంశంలోనూ హిట్లర్ స్ఫూర్తిని బహిరంగంగా ప్రవచించడం మనమెవరమూ చూడలేదు, వినలేదు కూడా. నార్సిసిజం, మెగలోమేనియా లాంటి లక్షణాలతో 'నేనే దేవుణ్ణి' అనే అహంకారం, ప్రశ్నలను ఎదుర్కోలేని మనో వికారం, అబద్ధాల ప్రచార వ్యవస్థను ప్రధాన ఆయుధంగా వాడే మరుగుజ్జు నైజం కలిగిన హిట్లర్ మానసిక స్థితి కారణాల అన్వేషణకు డీఎన్‌ఏ విశ్లేషణ కూడా జరిగింది. మనస్తత్వ శాస్త్ర పితామహుల్లో ఒకరైన ప్రొఫెసర్ ముర్రే తన 'ఎక్స్‌ప్లోరేషన్స్ ఇన్‌పర్సనాలిటీ ' అనే గ్రంథంలో హిట్లర్ మనస్తత్వాన్ని స్పష్టంగా విశ్లేషించారు. 'పగ పెంచుకోవడం, విమర్శలు సహించలేక పోవడం, అధికంగా ఇతరుల దృష్టిని ఆకర్షించాలని కోరుకోవడం, ఇతరులను కించపరచడం, వేధించడం బలవంతపు నేర ప్రవృత్తి తదితర గుణాలు హిట్లర్ మనస్తత్వానికి కొలమానాలని అనేక కోణాల్లో నాజీ నియంత జీవితాన్ని అధ్యయనం చేసి విశ్లేషించారు. సరిగ్గా అవే లక్షణాలు రేవంత్‌రెడ్డిలో కొంత కాలంగా తెలంగాణ సమాజం చూస్తున్నది. జాతి విద్వేషాలు రెచ్చగొట్టి ప్రపంచాన్ని శాసించాలని హిట్లర్ కుట్రలు చేశాడు. అదే బాటలో కులాల మధ్య వివాదం రాజేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలనే వ్యవహార శైలి చాలా స్పష్టంగా రేవంత్‌రెడ్డిలో తేటతెల్లమవుతున్నది. అలాగే కృతజ్ఞత చూపలేకపోవడం, ఓర్వలేనితనం, నిర్మాణాత్మక దృక్పథ లేమి, ఆత్మవిశ్వాస లోపం వంటి ఇతర అవలక్షణాలు కూడా కలిగిన హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో యూదులనే కాదు, గత చారిత్రక కట్టడాలను కూడా లక్ష్యంగా చేసుకొని నాశనం చేశాడు. పోలాండ్ రాజధాని వార్సాలోని పురాతన కట్టడాలు, భవనాలను నేలమట్టం చేశాడు. లండన్ నగరంలో చారిత్రక చర్చిలు, ఎన్నో అద్భుతమైన భవంతులను బాంబులతో ధ్వంసం చేశాడు. చివరికి పారిస్‌లోని ఈఫిల్ టవర్‌తోపాటు చారిత్రక కట్టడాలన్నింటినీ పేల్చివేయాలనే ఉన్మాదపు ఆదేశాన్ని నాజీ సైన్యానికి జారీ చేశాడు. అయితే హిట్లర్ విపరీత పోకడలతో విసిగిపోయిన ఆనాటి జర్మన్ జనరల్ హిట్లర్ ఆదేశాలను ధిక్కరించి కట్టడాలను కాపాడాడు. ఇదే మనస్తత్వంతో రేవంత్ కూడా కాళేశ్వరం కూలిపోవాలని, కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి ప్రతిమ మార్చాలని, అంబేద్కర్ స్థూపాన్ని బంధించాలని, భూములను లాక్కోవాలని, భవనాలు కూల్చివేయాలని ఇలా చరిత్రను ధ్వంసం చేసే ఎన్నో చర్యలు చేపడుతున్నారు. ఇవన్నీ అర్థం చేసుకున్న కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన అధికారిక ఫేస్‌బుక్ పేజీలో స్పందిస్తూ హిట్లర్ స్ఫూర్తి మంత్రంపై సీఎం రేవంత్‌రెడ్డి కేవలం నోరు జారలేదని, కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని బహిర్గతం చేశారని స్పష్టంగా వివరించారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు, అధికార కేంద్రాలు కుడి, ఎడమలకు మారటానికి కారణాలు అనేకం. కానీ పాలనా పగ్గాలు చేపట్టిన నాయకుల మనస్తత్వమే సర్కార్ సైకాలజీగా మారి, ప్రజల జీవితాలపై పెను ప్రభావం చూపెడుతుంది. సీఎం తలలో సైతాన్ తిష్టవేసుకొని వేసుకొని కూర్చున్న తర్వాత సర్కార్‌లో మాత్రం పరమాత్ముడి దర్శనం ఎలా కలుగుతుంది? కనీస మానవత్వం ఎలా ప్రతిబింబిస్తుంది? అందుకే ప్రజలపై పగతో రగులుతున్న ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు మోయకతప్పడంలేదు. ఇప్పుడు సీనియర్ జర్నలిస్ట్ ఎన్. రామ్ ముందు రాష్ట్రం పరువు మాత్రమే కాదు, దేశం మొత్తం ముందు తెలంగాణ నవ్వులపాలైపోతున్నది. ప్రజల్లో నుంచి ప్రభవించే నాయకత్వాని కి ఉండే పరిజ్ఞానాన్ని, పెట్టుబడిదారీ పార్టీలు పెంచి పోషించిన నాయకగణం నుంచి ఎన్నటికీ ఆశించ లేం. కానీ హిట్లర్ లాగే అలా విద్వేషంలో నుంచి వికసించిన రేవంత్‌రెడ్డి లాంటి పాలకులు, సృష్టిం చే విధ్వంసానికి వర్తమాన ప్రగతి ప్రాణాలొదలా ల్సి రావడమే విషాదం. ఏదేమైనా సర్కార్ మస్తిష్కంలో సైతాన్ ఉన్నదని, ఆ సైతానే వికృత చర్యలకు పాల్పడుతున్నదని అర్థమైపోయింది.

## దాహార్తిని తీర్చే ప్రణాళికలేవి?

సంక్షోభాలు అకారణంగా రావు. అంచనాలున్నప్పుడూ, సమస్య అంతకంతకు ఉగ్ర రూపం దాలుస్తున్న వైనం కనబడుతున్నప్పుడూ మేల్కొంటే సకాలంలో వాటిని నివారించటం, అధిగమించటం వీలవుతుంది. కానీ మన పాలకుల విధానాలన్నీ దాహం వేసిన ప్పుడు బావి తవ్విన చందాన ఉంటున్నాయి. అందువల్లే ఈ వేసవిలో దేశంలోని మహా నగరాలన్నీ కనీ వినీ ఎరుగని నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ జనాభాలో మన వాటా 18 శాతం. కానీ ప్రపంచ నీటి వనరుల్లో వాటా కేవలం 4 శాతం మాత్రమే. ఇంత వ్యత్యాసం ఉన్నప్పుడు నీటి వనరుల సంరక్షణ విషయంలో మొదటినుంచీ ఎంత జాగ్రత్తగా ఉండాలో చెప్పనవసరం లేదు. వాతావరణ మార్పులు ఒక్కటే కాదు... భూగర్భ జలాల వినియోగంలో జాగ్రత్తలు పాటించకపోవటం, నగర పట్టణ ప్రాంతాల్లో నీటిని కాస్తయినా పట్టింపు లేకుండా వృథా చేయటం వంటివి సైతం సమస్యను ఉగ్ర రూపం దాల్చేలా చేస్తున్నాయి. ప్రపంచం నీటి కొరత, ఎద్దడి, సంక్షోభం దశల్ని దాటి ఇప్పుడు నీటి దివాలా(పునరుత్పాదకతకు వీల్లేనివిధంగా పూర్తిగా అడుగంటడం) వరకూ వచ్చిందని ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయ జల, పర్యావరణ, ఆరోగ్య సంస్థ ఈమధ్య ప్రకటించింది. అయితే దీన్నుంచి తప్పించుకోవటానికి ఇప్పటికీ మార్గాలున్నాయి. గండం గట్టెక్కడానికి తోచినవిధంగా చేసుకుపోవటం బదులు పారదర్శక విధానాలు పాటించటం అవసరమని ఆ సంస్థ సూచించింది. ఒక ప్రణాళికాబద్ధంగా సహజ నీటివనరుల రీచార్జ్‌కి అనుసరించాల్సిన మార్గాలేమిటో నిర్ధారించుకోవటం, వాగులు, వంకలు, జలాశ యాలు నిండటానికి దోహదపడే కొండలు, గుట్టల్ని ప్రాణప్రదంగా కాపాడుకోవటం అవసరమని నిపుణులంటున్నారు. ప్రపంచంలో 70 శాతం జలాశయాలు క్రమేపీ క్షీణిస్తు న్నాయనీ, 400 కోట్లమంది ప్రజలు ఏడాదిలో కనీసం ఒక నెలపాటు నీటి ఎద్దడి ఎదు ర్కొంటున్నారనీ సమితి విశ్వవిద్యాలయం అంటున్నది. తీవ్ర నీటి కొరత ఎదుర్కొంటున్న నగరాల్లో ఢిల్లీ, కోల్‌కతా చెన్నై, బెంగళూరులతోపాటు హైదరాబాద్ కూడా ఉంది. ఈ నీటి కొరత ప్రజారోగ్యానికి కూడా ముప్పు కలిగిస్తోంది. 14 యేళ్లలోపున్న 80 లక్షల మంది బాలలు తాగునీటి నాణ్యత నాసిరకంగా ఉండటంవల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని సంస్థ నివేదిక చెబుతోంది.

# కేబీఆర్ పార్క్‌లో పెట్‌ఫోక్ ప్రత్యేక పెంపుడు జంతు సంరక్షణ కేంద్రం ప్రారంభం

**తెలుగుజ్యోతి, హైదరాబాద్, జూన్ 18:**

పెంపుడు జంతువుల సంరక్షణ రంగంలో వేగంగా ఎదుగుతున్న సంస్థ పెట్‌ఫోక్, హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద ప్రత్యేక పెంపుడు జంతు సంరక్షణ కేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్.వి. కర్ణన్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కేంద్రంలో పెంపుడు జంతువుల శుభ్రత, ఆరోగ్య సంరక్షణ, పోషకాహార సలహాలు, రోజువారీ అవసరాలకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ఇప్పటికే పలు నగరాల్లో సేవలందిస్తున్న పెట్‌ఫోక్ సంస్థ, దేశవ్యాప్తంగా తన సేవలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, 2027 మధ్య నాటికి దేశవ్యాప్తంగా 100



కేంద్రాలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక అనుభవ కేంద్రాలు, చిన్న సంరక్షణ కేంద్రాలు, సంచార సేవా వాహనాలు, భాగస్వామ్య కేంద్రాల ద్వారా ఈ విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే పెంపుడు జంతువుల కోసం స్నాన ద్రావకాలు, ఆరోగ్య వర్ధక ఉత్పత్తులు, సంరక్షణ సామగ్రి, ఇతర అవసర వస్తువులను త్వరలోనే



మార్కెట్‌లోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.పెంపుడు జంతువుల యజమానులకు నాణ్యమైన, సులభమైన, అందుబాటులో ఉండే సేవలను అందించడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ కేంద్రం పెంపుడు జంతు సంరక్షణ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రవీంద్రభారతిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వి హెచ్ హనుమంతరావుకు ఘన సన్మానం





**హైదరాబాద్ జూన్ 17 (తెలుగు జ్యోతి ప్రతినిధి)**

రవీంద్రభారతి లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగాప్రభుత్వసలహాదారువి హెచ్.హనుంతరావు, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి,వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ లను ఘనంగా సన్మానించారు కార్యక్రమంకి ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘానికి రెండు కోట్లు మంజూరు చేయిస్తానని మున్నూరు కాపు సంఘం బిల్డింగు త్వరగా కట్టించడానికి ప్రయత్నిస్తానని వారుహామీఇచ్చారు .రవీంద్రభారతిలోజరిగినకార్యక్రమానికిమున్నూరుకాపు ముద్దు బిడ్డలకు సన్మాన సభసందర్భంగాకల్లూరి హన్మంత్ రావు పటేల్, కల్లూరి హరికృష్ణ పటేల్ ల సౌజన్యంతో)అన్నప్రసాదం చేయడం జరిగిందికార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య,శ్యామ్ మోహన్, మున్నూరు కాపు, పురుషోత్తం రావ్, లక్ష్మణ్, కేఎస్ ఆనందరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నేతలు తదితరులు పాల్గొని సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి జన్మదిన వేడుకలు.. పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి



**తెలుగుజ్యోతి రామచంద్రపురం, ప్రతినిధి..**

బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి ఎమ్మెల్సీ అంజి రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది . ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల యొక్క సమస్యలు తీరుస్తున్నటువంటి ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంజర్ల సునంద కృష్ణమూర్తి , రజిని, రాఘవేందర్, రాజేశ్వరి మరికొందరు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బుయ్యని సాయినాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా





**శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 18**

నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుయ్యని సాయినాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప జనరల్ స్టోర్ సమీపంలో జరిగిన కార్యక్రమంలో కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ పాల్గొని సాయినాథ్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సాయినాథ్ గౌడ్‌ను ఘనంగా సన్మానించి, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసీరామ్ నాయక్, కాంగ్రెస్ నాయకుడు నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, బండోనీగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, వెంకమ్మగూడ కాంగ్రెస్ నాయకుడు గుండాల వేణుగోపాల్, మేకగూడ నాయకుడు విఘ్నేశ్వర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఉయ్యని శ్రీకాంత్, ఏం శివప్రసాద్ గౌడ్, వినయ్ గౌడ్, అర్జున్ గౌడ్, శ్యామ్ యాదవ్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మ మాట--అంగన్‌వాడి బాట కార్యక్రమానికి చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్‌వాడి కేంద్రాలే పునాది

**: గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్ కుర్మా**



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 18**

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో "అమ్మ మాట--అంగన్‌వాడి బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ అంగన్‌వాడి ఉపాధ్యక్షురాలు మన్నెమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్, డిప్యూటీ సర్పంచ్ వడ్డే యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించి నాణ్యమైన ప్రాథమిక విద్య, పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మహేశ్వరి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ పాల్గొని అంగన్‌వాడి విద్య ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి అంగన్‌వాడి కేంద్రాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని నందిగామ మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీభాయి పర్యవేక్షణలో నిర్వహించారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, అంగన్‌వాడి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలి



**ఆమదాలవలస బార్ ప్రెసిడెంట్ కణిత విజయలక్ష్మి**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏమాత్రం సమర్థనీయమని కాదని ఆమదాలవలస బార్ ప్రెసిడెంట్ కణిత విజయలక్ష్మి అన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని రాష్ట్ర మహిళలందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన గౌరవప్రదమైన పదవిలో ఉన్న రాష్ట్ర మహిళా హోంమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు. మహిళల గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం ఏ పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి వెంటనే స్పందించి గుడివాడ అమర్నాథ??ప చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ విభేదాలు ఉంటే విధానాలపై చర్చించాలే గానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే, లపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి వ్యాఖ్యలు మహిళలు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని దెబ్బతీసే ప్రమాదం ఉందని తెలిపారు.

## గూడూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని రాజేంద్రనగర్ డిపో మేనేజర్ వినతి పత్రం అందజేసిన గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 18**

కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామ ప్రజలకు సరైన సమయంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్ దయానంద్ గుప్తా పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆయన రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గ్రామ ప్రజలు విద్య, ఉద్యోగాలు, వైద్య అవసరాల కోసం నిత్యం శంషాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, సమయానికి బస్సులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గూడూరు గ్రామానికి అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన డిపో మేనేజర్, శంషాబాద్ నుంచి గూడూరు వరకు రోజుకు ఆరు బస్సు ట్రిప్పులు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ దయానంద్ గుప్తా తెలిపారు. డిపో మేనేజర్ హామీతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## కేశంపేట్ పోలీస్ స్టేషన్‌పై కమిషనర్ డాక్టర్ తరుణ్ జ్యోషి ఆకస్మిక తనిఖీ

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 18**



ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జ్యోషి గురువారం కేశంపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితి, శాంతిభద్రతల పరిస్థితిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశమై ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పలు కీలక సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.సైబర్ నేరాలు, మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గ్రామస్థాయిలో కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించే దిశగా ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత డీసీపీ శిరీష, ఏసీపీ, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నారైల బ్యాంక్ డిపాజిట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం

భారత ఆర్థిక వ్యవస్థకు విదేశీ మారకద్రవ్య ప్రవాహాలను పెంచే దిశగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నారైలు , ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా నుంచి అధిక మొత్తంలో డిపాజిట్లను ఆకర్షించేందుకు ఎంపిక చేసిన నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్, ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ డిపాజిట్లపై అమలులో ఉన్న వడ్డీ రేటు పరిమితులను తాత్కాలికంగా తొలగించింది. ఈ సడలింపు 2026 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. ఆర్బీఐ తాజా మార్గదర్శకాల ప్రకారం.. మూడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలపరిమితి గల తాజా ఎన్ఆర్ఈ డిపాజిట్లపై బ్యాంకులు తమ అవసరాలకు అనుగుణంగా అధిక వడ్డీ రేట్లు ప్రకటించవచ్చు.

# ఇన్ముల్ నర్వ గ్రామంలో యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

: సీఐ నర్సయ్య

తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జూన్ 18



గ్రామీణ ప్రాంతాల యువత చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక ఆసక్తి పెంచుకుని తమ ప్రతిభను చాటాలని కొత్తూరు సీఐ నర్సయ్య పిలుపునిచ్చారు. మైక్రోసాఫ్ట్ సహకారంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం కొత్తూరు మండల కేంద్రం మరియు ఇన్ముల్ నర్వ గ్రామంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందాలని సీఐ నర్సయ్య ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధులు తెలిపారు. కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన యువకుల కోసం కొత్తూరు కేపీఎల్ గ్రౌండ్‌లో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహిస్తుండగా, యువతుల కోసం ఇన్ముల్ నర్వ సిఎల్‌సి మైదానంలో ఖోఖో, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ పోటీలను ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నారు. పోటీల్లో విజేతలు, రన్నరప్ జట్లకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీనియర్ మేనేజర్ భరత్, మేనేజర్ రాములు, వీడీసీ కమిటీ ప్రతినిధులు, గ్రామ నాయకులు, క్రీడాకారులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం

అడ్డుకున్న పోలీసులు
గన్ పార్కు వద్ద అరెస్టులు

తెలుగుజ్యోతి హైదరాబాద్, జూన్ 18:





రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్" కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు. తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 23న జరగనున్న కేటీఆర్ సమావేశం విజయవంతానికి సన్నాహాలు

బూత్ స్థాయిలో బీఆర్ఎస్ బలోపేతానికి కార్యాచరణ
శేరిలింగంపల్లి పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సమావేశం
సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంపై చర్చ
సమావేశానికి భారీగా కార్యకర్తల సమీకరణపై దృష్టి
బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకుల పిలుపు

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూన్ 18:







ఈ నెల 23వ తేదీన మియాపూర్ నరేన్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు విస్తృత స్థాయిలో సన్నాహాలు చేపడుతున్నాయి.
ఈ నేపథ్యంలో గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో, శ్రీరామ్‌నగర్ డివిజన్ నాయకుడు విజయ్ రెడ్డితో కలిసి ఉమ్మడి శేరిలింగంపల్లి డివిజన్ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం, బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం, అలాగే 23వ తేదీన జరిగే సమావేశానికి భారీ సంఖ్యలో కార్యకర్తలను సమీకరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, భవిష్యత్ విజయాలకు ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఎమ్ ఏన్ ఆర్ ఇండో ఇంగ్లీష్ స్కూల్ అధిక ఫీజులపై డీఈవోకు ఫిర్యాదు





ఎమ్ ఏన్ ఆర్
ఇండో ఇంగ్లీష్ స్కూల్‌పై అధిక ఫీజుల ఆరోపణలు
డీఈవోకు ఏఐఎస్ఎఫ్ఐఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పణ
విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని తల్లిదండ్రుల ఫిర్యాదు
విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ హామీ

హైదరాబాద్, జూన్ 18 (తెలుగుజ్యోతి):

శేరిలింగంపల్లి మండలం మియాపూర్ స్వర్ణపురిలోని ఎమ్మెన్నార్ ఇండో ఇంగ్లీష్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు, లేట్ ఫీజులు, ప్రత్యేక ఫీజుల పేరుతో భారీగా వసూళ్లు చేస్తోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ఐఎస్ ప్రతినిధులు, తల్లిదండ్రులు కలిసి రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏఐఎస్ఎఫ్ఐఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి ఆధ్వర్యంలో జిల్లా విద్యా అధికారి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణచంద్రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. స్కూల్ యాజమాన్యం ఫీజులు చెల్లించని విద్యార్థులను అవమానించడం, పరీక్షలకు అనుమతించబోమని బెదిరించడం, నిబంధనలకు విరుద్ధంగా లేట్ ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. అలాగే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను బహిరంగ మార్కెట్ కంటే అధిక ధరలకు పాఠశాలలోనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు విషయాన్ని సీరియస్‌గా తీసుకుని వెంటనే విచారణ జరిపి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ఐఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి, కమిటీ సభ్యులు ఈశ్వర్, జెడి గణేష్ తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నఉమెంత్యాల గ్రామంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 18

కొందుర్గు మండలంలోని చిన్నఉమెంత్యాల గ్రామంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ భక్తి భావం మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తుందని, గ్రామాల అభివృద్ధి, సుభిక్షత కోసం గ్రామ దేవతల ఆశీస్సులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, రామకృష్ణ, సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ నర్సిములు, గోపాల్, మహదేవ్‌పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, అయోధ్యపూర్ సర్పంచ్ గోపాల్ నాయక్, చింతకుంటతండా మాజీ సర్పంచ్ హరినాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు రాయికంటి కృష్ణారెడ్డి, ఎన్నంపల్లి రాఘవేందర్ రెడ్డి, బాలనగర్ హనుమంత్ రెడ్డి, సుభాన్ రెడ్డి, భూపాల్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీసీఐ కీలక నిర్ణయం!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2027 సీజన్‌కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక ప్రకటన చేసింది. క్యాష్ రిచ్ లీగ్ ఇరవయ్యవ ఎడిషన్.. గత సీజన్‌తో పోలిస్తే దాదాపు రెండు వారాల ముందే ఆరంభం అవుతుందని వెల్లడించింది. కాగా గతేడాది ఐపీఎల్ మార్చి 28న మొదలై.. మై 31న ఫైనల్‌తో ముగిసిన సంగతి తెలిసిందే. అహ్మదాబాద్ వేదికగా జరిగిన టైటిల్ పోరులో.. డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. గుజరాత్‌ను చిత్తు చేసి ట్రోఫీని ముద్దాడింది. ఇక వచ్చే సీజన్ విండో గురించి బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా కీలక వ్యాఖ్యలు చేశాడు.


# సర్వే నెం. 259లో అక్రమంగా కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు..

**తక్షణమే తొలగించాలని బాధితుడు వడ్ల వెంకటేశం చారి**

**నవాబ్‌పేట్ మండలం, చౌడూర్ గ్రామం:**

**నవాబ్‌పేట్ మండలం చౌడూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 259లో ఉన్న తమ వ్యవసాయ భూమిలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా, భూమి యజమానుల అనుమతి లేకుండానే కరెంట్ స్తంభాలు (విద్యుత్ పోల్స్) మరియు కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్రమంగా ఏర్పాటు చేశారని బాధితుడు వడ్ల వెంకటేశం చారి ఆరోపించారు.**





**వికారాబాద్ జిల్లా బ్యూరో తెలుగు జ్యోతి న్యూస్**

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, ఈ భూమి తమ కుటుంబ వారసత్వ ఆస్తి కాగా, వడ్ల బిచ్చయ్య, వడ్ల సత్యనారాయణ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, చట్టబద్ధమైన అనుమతులు పొందకుండా కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ఈ చర్య వల్ల తమ భూమి హక్కులకు భంగం కలిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయంపై సంబంధిత విజిలెన్స్ అధికారులకు ఈరోజు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వడ్ల వెంకటేశం చారి తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు చట్టపరంగా విచారణ చేపట్టి, అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ మరియు విద్యుత్ స్తంభాలపై సమగ్ర ఎంక్వైరీ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పేర్కొన్నారు. దీంతో సర్వే నంబర్ 259లో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్, హెవీ విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగించాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

అలాగే, అక్రమంగా కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు పాల్పడ్డారని ఆరోపిస్తున్న వడ్ల బిచ్చయ్య, వడ్ల సత్యనారాయణపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది.

"మా అనుమతి లేకుండా, మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మా భూమిలో ఏర్పాటు చేసిన కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలి. విద్యుత్ శాఖ అధికారులు ఈ వ్యవహారంపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలి" అని బాధితుడు వడ్ల వెంకటేశం చారి విజిలెన్స్ అధికారులను కోరారు.

# సీసీఐ అమ్మకానికి కుట్ర

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన కమిటీ అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ పునఃప్రారంభ విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో "హలో యువత చలో సీసీఐ పరిశ్రమ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. పరిశ్రమను అమ్మేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నామని మండిపడ్డారు.

**కుట్రతోనే నిర్లక్ష్యం**

నల్లజెండాలతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి సీసీఐ పరిశ్రమ వరకు యువత, నాయకులు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీసీఐ పరిశ్రమ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. పరిశ్రమలో స్క్రాప్‌గా మార్చిన ప్రాంతాలను మాజీ మంత్రి జోగు రామన్న, సీసీఐ సాధన కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందే యువత ఆశలు చెదిరిపోతుంటే అండగా నిలవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వలాభాల కోసం పరిశ్రమను తుక్కుగా మారుస్తున్నాయని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా పరిశ్రమలు లేని వెనుకబడిన జిల్లాగా ఉందని,సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే వేలాది మంది యువతీ యువకులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని రామన్న పేర్కొన్నారు. కేంద్ర నాయకులు బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్క్రాప్ టెండర్ల వ్యవహారంపై తాము ప్రశ్నించినప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతుండగా, వందేళ్లకు సరిపడా ముడి సరుకు ఉన్నప్పటికీ పరిశ్రమ పునఃప్రారంభానికి ఒత్తిడి తేవడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు.




**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చర్చలు**

సీసీఐ అమ్మకాన్ని ప్రోత్సహించడం ద్వారా యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం తగదన్నారు. రానున్న రోజుల్లో ఆదిలాబాద్ ప్రజలు దీనిపై గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. సాధన కమిటీ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రులను కలిసి సీసీఐ పునఃప్రారంభం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి కే.టి.రామారావు ఆధ్వర్యంలో సీసీఐ పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నామని రామన్న పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల పక్షాన నిలవాలని కోరారు. సీసీఐ పరిశ్రమ అమ్మకం, స్క్రాప్ టెండర్ల పేరుతో జరుగుతున్న కుట్రలను సీసీఐ సాధన కమిటీతో కలిసి అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు.

## జూన్ 20 తర్వాత వానలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4–5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20–21 వరకు సమయం పట్టవచ్చు.

## లంచం తీస్తే తప్పించుకోలేరు... ఏసీబీ ఉచ్చు నుంచి తప్పించుకోలేకపోయిన ఏఈ

**పటాన్చెరు , జూన్ 18: తెలుగు జ్యోతి**



ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను మరచి లంచాల కోసం చేయి చాచితే చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో బొల్లారం ఘటన మరోసారి రుజువు చేసింది. రూ.25 వేల లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ ఏఈ రామకృష్ణారెడ్డి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కడం పోలీసు కేసు నమోదు కాకుండా చూసేందుకు ఓ వ్యక్తి నుంచి రూ.25 వేల లంచం డిమాండ్ చేసి, అదే మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకోవడం అవినీతి అధికారులకు గట్టి హెచ్చరికగా నిలిచింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకోవాలంటే తప్పనిసరిగా లంచం ఇవ్వాల్సిందే అన్న భావనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ చర్య కొంత ఊరటనిచ్చిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల కష్టార్జిత డబ్బును అక్రమంగా వసూలు చేసే అవినీతి అధికారులపై ఇలాంటి కఠిన చర్యలు మరింత పెరగాలని, లంచం అడిగిన వారిపై వెంటనే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి. "లంచం ఇస్తే పని త్వరగా అవుతుంది" అనే భావనను విడిచిపెట్టి, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ధైర్యంగా ముందుకు వస్తేనే వ్యవస్థలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొంటున్నారు. బొల్లారం ఘటన అవినీతి అధికారులకు హెచ్చరికగా, నిజాయితీగా పనిచేసే అధికారులకు ప్రోత్సాహకంగా నిలుస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. "లంచం తీసుకునే చేతికి చివరికి సంకెళ్లు తప్పవు" అనే సందేశాన్ని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

## పిల్లాడ్ని సర్కార్ స్కూల్‌లో చేర్పించిన కలెక్టర్

**విజయనగరం :** లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించి పిల్లలను కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో చదివించేందుకు తల్లిదండ్రులు తహతహలాడుతున్న రోజులివి. చివరికి ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సైతం తమ పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థలకే పంపుతున్న తరుణంలో.. ఒక జిల్లా అత్యున్నత అధికారే ఆదర్శంగా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి తన కుమారుడు క్రిష్ ధరణ్‌రెడ్డిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని చేతల్లో నిరూపించారు.కలెక్టర్ ప్రభాకరరెడ్డికి ఇది కొత్తేమీ కాదు. గతంలో ఆయన ఎక్కడ పనిచేసినా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించారు. గతంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు, ఆ తర్వాత విజయవాడలో శాప్ ఎండీగా పనిచేసిన కాలంలోనూ ఆయన ఇద్దరు పిల్లలను విజయవాడ పటమటలోని జెడ్పీ హైస్కూల్‌లోనే చదివించారు. అక్కడ క్రిష్ ధరణ్‌రెడ్డి తొమ్మిదో తరగతి పూర్తి చేయగా, ప్రస్తుతం ప్రభాకరరెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా బదిలీ కావడంతో.. కుమారుడిని పార్వతీపురంలోని ప్రతిష్టాత్మక 'డాక్టర్ దిండిగల్ వెంకట్రావు మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్' లో పదో తరగతిలో చేర్పించారు. సాధారణ ప్రైవేట్ స్కూల్ విద్యార్థిలాగే క్యూలైన్‌లో నిలబడి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ ఏడాది విడుదలైన ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల సత్తాను చాటాయి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు గట్టి పోటీ ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 590 కి పైగా మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. మరీ ముఖ్యంగా, కలెక్టర్ ప్రభాకరరెడ్డి నేతృత్వంలోని పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతం ఉత్తీర్ణతతో వరుసగా నాలుగో ఏడాది కూడా రాష్ట్రంలోనే నెం.1 స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందనడానికి ఈ రికార్డు స్థాయి ఫలితాలే నిదర్శనం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా కలెక్టర్ల సదస్సులో ప్రభాకరరెడ్డి విద్యా విధానాలను, ఆయన ప్రవేశపెట్టిన ముస్తాబు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

**రెట్టింపైన ఉపాధ్యాయుల బాధ్యత**

ఒక జిల్లా మేజిస్ట్రేట్ కుమారుడు తమ పాఠశాలలో చేరడంతో స్కూల్ సిబ్బంది, తోటి విద్యార్థుల తల్లిదండ్రులలో ఒక కొత్త ఉత్సాహం, నమ్మకం నెలకొన్నాయి. కలెక్టర్ కుమారుడు తమ స్కూల్‌లో చేరడం వల్ల విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు, పర్యవేక్షణ లభిస్తాయని, బోధనలో తమ బాధ్యత కూడా మరింత పెరిగిందని ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఇదే పాఠశాలలో ఐటీడీఏ పీవోగా పనిచేసిన కూర్మనాథ్ కూడా తన కుమారుడిని చదివించారు.అధికార గర్వం ప్రదర్శించకుండా, ప్రభుత్వ బడుల బలోపేతానికి స్వయంగా కలెక్టరే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సమాజానికి ఒక గొప్ప సందేశాన్నిచ్చింది. పెద్ద పెద్ద పదవుల్లో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినప్పుడే సామాన్యులకు కూడా ఆ వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది. కార్పొరేట్ పాఠశాలల ఫీజుల భారాన్ని మోయలేక సతమతమవుతున్న మధ్యతరగతి తల్లిదండ్రులకు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తీసుకున్న నిర్ణయం ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## తీర ప్రాంతాల్లో హరిత వలయాలు.

**విజయవాడ :** ఏపీ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహజ వనరులను వాడుకుంటూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా... ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతాన్ని అటు టూరిజం పరంగా, ఇటు పర్యావరణ పరంగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళుతోందిఏపీ కోస్తా తీరాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడమే కాకుండా, పర్యావరణ రక్షణ కోసం 'కోస్తా గ్రీన్ బెల్ట్'ను విస్తరించేందుకు డిప్యూటీ పవన్ కల్యాణ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా ఈరోజు సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తీర ప్రాంతాల్లో భారీగా మొక్కలు నాటి, హరిత వలయాలను (గ్రీన్ జోన్స్) ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చని, తుపానుల తీవ్రతను తగ్గించవచ్చని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీనికోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ గ్రీన్ బెల్ట్ ప్రాజెక్ట్‌లో కేవలం ప్రభుత్వానిదే కాకుండా స్థానిక ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో సామాజిక అడవుల . పెంపకానికి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులకు స్పష్టం చేశారు.

## రూ.750కే 15 లక్షల ప్రమాద బీమా

**రాజమండ్రి :** పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక భరోసా కోసం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై బీజేపీ ఏపీ శ్రేణులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాయి. ఇందులో భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో పర్యటించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్... పోస్టల్ శాఖ ద్వారా కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల ప్రత్యేక నమోదు స్టాల్‌ను అధికారికంగా ప్రారంభించారు.


తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. ఆసక్తికరంగా టీజర్!

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## 'పెద్ది' రీలోడెడ్.. 5 నిమిషాల కొత్త సీన్లతో థియేటర్లలోకి రామ్ చరణ్ స్పోర్ట్స్ డ్రామా!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.

## కాజల్ అగర్వాల్ 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ విడుదల.!

బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ ఢ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.





## విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్: గ్రాండ్‌గా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు!

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి అధికారికంగా శ్రీకారం చుట్టుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు ఈరోజు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి సందడి చేశారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## కోలీవుడ్‌లో ఫెస్టివల్ ఫైట్.. దీపావళికి తలపడుతున్న రజనీకాంత్, ధనుష్!

కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొనగా, డీల్ దాదాపు ఫైనల్ స్టేజ్‌లో ఉంది. అంతేకాదు, ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ క్లాష్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223